### తెలంగాణ ఆరో స్థానం

158 బీసీఏ, బీబీఏ, బీఎంఎస్ కాలేజీలతో తెలంగాణ దేశంలో ఆరోస్థానంలో నిలిచింది. ఈ కోర్సుల నిర్వహణకు 2024-25 విద్యాసంవత్సరంలో జాతీయంగా 3,271 కాలేజీలకు ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు ఏప్రిల్ 11న వెల్లడించారు. ఈ అనుమతులు ఇదివరకు ఆయా రాష్ట్రాల్లోని వర్సిటీలే ఇచ్చేవి. తొలిసారి వీటిని ఏఐసీటీఈ కిందకు చేర్చారు. అత్యధికంగా 694 కాలేజీలతో కర్ణాటక మొదటి స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (467) 2, కేరళ (309) 3, మధ్యప్రదేశ్ (183) 4, పంజాబ్ (159) 5, తెలంగాణ (158) 6, గుజరాత్ (153) 7, బీహార్ (153) 8, హర్యానా (152) 9, తమిళనాడు (114) 10వ స్థానాల్లో నిలిచాయి.

# ప్రపంచ ఉత్తరాగ్రాన ఉన్న అతిపెద్ద పట్టణం ఏది?




**1. జతపర్చండి.**

1. ముడత పర్వతాలు — ఎ. రెండు ఖండ పలకలు ఎదురెదురుగా వచ్చినప్పుడు
2. పగులు లోయలు — బి. రెండు సముద్ర పలకలు ఎదురెదురుగా వచ్చినప్పుడు
3. అగాధాలు — సి. రెండు ఖండ పలకలు దూరంగా జరిగినప్పుడు
4. రిడ్జ్‌లు — డి. రెండు సముద్ర పలకలు దూరంగా జరిగినప్పుడు

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
3) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
4) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి

**2. ధ్రువ నక్షత్రం కదులుతున్నట్లు కనిపించదు ఎందుకని?**
1) అది ధ్రువాల నుంచి చాలా దూరంలో ఉంది
2) అది భూ భ్రమణ అక్ష రేఖా దిశలో ఉంది
3) అది భూ భ్రమణ వేగంతోనే కదులుతుంది
4) అది దాదాపు విశ్వానికి మధ్యలో ఉంది

**3. ఏ గ్రహం మిగతా గ్రహాల కంటే కాంతిని ఎక్కువగా పరివర్తనం చెందిస్తుంది?**
1) భూమి 2) శుక్రుడు
3) బుధుడు 4) అంగారకుడు

**4. అంతర్జాతీయ దిన రేఖ ($360^0$ తూర్పు, పశ్చిమ రేఖాంశం) కింది వాటిలో దేనిగుండా వెళ్తుంది?**
1) పసిఫిక్ మహాసముద్రం 2) బేరింగ్ జలసంధి
3) ఏలూషియన్, కిరిబతి, ఫిజి, టోంగో దీవులు
4) పైవన్నీ

**5. సూర్యుడికి గల అతి బాహ్య వలయం పొరను ఏమని పిలుస్తారు?**
1) స్ట్రాటోస్ఫియర్ 2) ఫొటోస్ఫియర్
3) కరోనా 4) క్రోమోస్ఫియర్

**6. మనం ఎల్లప్పుడూ ఎందుకు చంద్రుడి ఒకే ముఖాన్ని చూస్తూ ఉంటాం?**
1) ఎందుకంటే అది భూమి కంటే చిన్నది కాబట్టి
2) అది దాని కక్ష్యపై భూమికి వ్యతిరేక దిశలో పరిభ్రమిస్తుంది కాబట్టి
3) అది భూమి చుట్టూ భ్రమించడానికి తన కక్ష్యపై తన చుట్టూ తాను పరిభ్రమించడానికి పట్టే కాలం సమానం కాబట్టి
4) భూమి సూర్యుడి చుట్టూ ఎంత వేగంగా తిరుగుతుందో అది కూడా భూమి చుట్టూ అంతే వేగంగా తిరుగుతుంది కాబట్టి

**7. కింది వ్యాఖ్యల్లో సరైన సమాధానం కలిగినదాన్ని గుర్తించండి?**
ఎ. బ్లాక్‌హోల్స్‌లో న్యూట్రాన్ నక్షత్రాలు ఉంటాయి
బి. నక్షత్రంలోని పదార్థం అంతరించిపోవడాన్నే బ్లాక్‌హోల్స్ అంటారు
సి. బ్లాక్‌హోల్స్ గురుత్వాకర్షణ బలంతో ఉంటాయి
డి. బ్లాక్‌హోల్స్ గురించి పరిశోధనలు చేసింది స్టీఫెన్ హాకిన్స్
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**8. జతపర్చండి.**

| పరికల్పనలు | కర్త |
|---|---|
| 1. ద్వినక్షత్ర పరికల్పన | ఎ. జార్జ్ లైమిట్రి |
| 2. బిగ్‌బ్యాంగ్ సిద్ధాంతం | బి. లిటిల్‌టన్ |
| 3. నిహారిక పరికల్పన సిద్ధాంతం | సి. టీసీ చాంబర్లీన్ |
| 4. గ్రహాల పరికల్పన సిద్ధాంతం | డి. లాప్లేస్ |

1) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**9. ప్రతిపాదన (ఎ): శుక్ర గ్రహం మీద జీవి నివసించి ఉండటం అసాధ్యం**
**కారణం (ఆర్): శుక్రుని వాతావరణం అంతా దాదాపు కార్బన్ డై ఆక్సైడ్ వాయువుతో నిండి ఉంది**
1) ఎ, ఆర్ నిజమైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ
2) ఎ, ఆర్ నిజమైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఎ నిజం, ఆర్ నిజం కాదు
4) ఎ, ఆర్ నిజమైనవి కావు

**10. జతపర్చండి.**

1. ప్రపంచంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం — ఎ. వోస్టోక్ (అంటార్కిటికా ఖండం)
2. ప్రపంచంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం — బి. అజీజియా (సహారా ఎడారి)
3. ప్రపంచంలో నమోదైన రెండో అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం — సి. ఓమికాన్ (సైబీరియా)
4. ప్రపంచంలో నమోదైన రెండో అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం — డి. మృతలోయ (సోనారన్ ఎడారి)

1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

**11. వాతావరణంలో లేని వాయువును గుర్తించండి?**
1) క్లోరిన్ 2) నైట్రోజన్
3) ఆర్గాన్ 4) మీథేన్

**12. ఉష్ణమండల తుఫానులు, అవి పిలిచే పేరుకు సంబంధించి కింది జతల్లో ఏవి సరైనవి?**
ఎ. అట్లాంటిక్, ఈశాన్య పసిఫిక్- హరికేన్
బి. వాయవ్య పసిఫిక్- టైఫూన్
సి. దక్షిణ పసిఫిక్, హిందూ మహాసముద్రం- సైక్లోన్ (తుఫాన్)
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**13. కింది వాటిలో ఏ రకపు మేఘాలు ఉన్నప్పుడు సరైన వాతావరణం ఉండదు?**
1) క్యుములోనింబస్ 2) స్ట్రాటస్
3) క్యుములస్ 4) సిర్రాస్

**14. జతపర్చండి.**
1. పవన భూస్వరూపాలు — ఎ. యార్డాంగ్స్, ప్లయాలు, బోడిగుట్టలు (ఇన్సెల్‌బర్గ్)
2. నదుల భూస్వరూపాలు — బి. కాస్కేడ్‌కెమ్స్, హగ్‌బాక్‌లు, స్పెర్స్‌లు
3. హిమానీ నదాలు — సి. ఎరిటే, ఫియోర్డ్స్, హర్న్
1) 1-బి, 2-ఎ, 3-సి 2) 1-ఎ, 2-సి, 3-బి
3) 1-ఎ, 2-బి, 3-సి 4) 1-సి, 2-బి, 3-ఎ

**15. నాగరికత ఊయలలుగా ప్రసిద్ధి చెందినవి?**
1) లోయలు 2) మైదాన ప్రాంతాలు
3) పీఠభూములు 4) పర్వతాలు

**16. జతపర్చండి.**
1. భూ ఉపరితలంలో ఉన్న మొత్తం జలభాగం — ఎ. 61 శాతం
2. ఉత్తరార్ధగోళంలో జలభాగం — బి. 97 శాతం
3. దక్షిణార్ధగోళంలో జలభాగం — సి. 81 శాతం
1) 1-బి, 2-సి, 3-ఎ 2) 1-ఎ, 2-బి, 3-సి
3) 1-సి, 2-బి, 3-ఎ 4) 1-బి, 2-ఎ, 3-సి

**17. జతపర్చండి.**
1. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం ఉష్ణప్రవాహం — ఎ. ఎంటిల్లిస్ ప్రవాహం
2. దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రం — బి. సుసీమా ప్రవాహం
3. ఉత్తర పసిఫిక్ మహాసముద్ర ఉష్ణప్రవాహం — సి. బ్రెజిలియన్ ప్రవాహం
4. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ఉష్ణప్రవాహం — డి. క్రామ్‌వెల్ ప్రవాహం
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
3) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి

**18. సంవత్సరంలో ఏ ప్రదేశంలోనైనా ఏ గ్రహణాలు ఎక్కువ ఏర్పడుతాయి?**
1) చంద్రగ్రహణం
2) సూర్య, చంద్ర గ్రహణాలు సమానంగా ఉంటాయి
3) సూర్యగ్రహణం 4) ఇంద్రగ్రహణాలు

**19. డైమండ్ రింగ్ దృగ్విషయం సూర్యగ్రహణం విడిపోయే సమయంలోని ఏ ప్రదేశంలో ఏర్పడుతుంది?**
1) సూర్యుని క్రోమోస్ఫియర్ దిగువ భాగం
2) సూర్యుని క్రోమోస్ఫియర్ ఎగువ భాగం
3) సూర్యుని కరోనా దిగువ భాగం
4) సూర్యుని కరోనా ఎగువ భాగం

**20. భూమిపై పోటు పాటులను కలుగజేయడంలో సూర్యుడు, చంద్రుని బలాల నిష్పత్తి భూమిపై కింది విధంగా ఉంటుంది?**
1) 5:5 2) 5:11 3) 10:2 4) 15:20

**21. వేలాపరిమితి (టైడల్ రేంజ్) అంటే?**
1) ఒక పోటుకు, తర్వాత పోటుకు మధ్యగల కాలపరిమితి
2) రెండు పోటుల మధ్య కాలపరిమితి
3) రెండు పాటుల మధ్య కాలపరిమితి
4) పోటుపాటుల వల్ల కలిగే నీటి మట్టపు భేదం

**22. శిలావరణం కింది వాటిలో దేన్ని సూచిస్తుంది?**
ఎ. భూపటల సముద్ర భూతలాలు
బి. భూపటల ఖండ భూభాగాలు
సి. భూ ప్రావారంపై ఘనస్థితిలో ఉన్న భాగం
డి. భూ ప్రావారంపై ద్రవస్థితిలో ఉన్న భాగం
1) ఎ, సి, డి 2) సి, డి
3) ఎ, బి, సి 4) బి, డి

**23. కింది వాటిలో ఏది భూపటలాన్ని, ప్రావారాన్ని వేరుచేస్తుంది?**
1) రిపెటి డిస్‌కంటిన్యూటీ
2) మొహరోవిసిక్ డిస్‌కంటిన్యూటీ
3) గుటెన్‌బర్గ్ డిస్‌కంటిన్యూటీ
4) లేహ్‌మాన్ డిస్‌కంటిన్యూటీ

**24. అవక్షేప శిలలకు సంబంధించి కింది ప్రవచనాలను పరిశీలించండి.**
ఎ. ఇవి పొరల రూపంలో ఉంటాయి
బి. ఇవి సచ్ఛిద్ర శిలలు సి. ఇవి మెత్తని శిలలు
పై వాటిలో నిజమైన వాక్యాలను గుర్తించండి?
1) ఎ, బి, సి 2) బి, సి 3) ఎ, బి 4) ఎ, సి

**25. ప్రతిపాదన (ఎ): అపసరణ పలక సరిహద్దుల వల్ల సముద్ర భూతల విస్తరణ జరుగుతుంది**
**కారణం (ఆర్): అభిసరణ పలక సరిహద్దుల ఫలితంగా భ్రంశ రేఖలు ఏర్పడుతాయి**
1) ఎ, ఆర్ నిజమైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ
2) ఎ, ఆర్ నిజమైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఎ నిజం, ఆర్ నిజం కాదు
4) ఎ నిజమైనది కాదు, ఆర్ నిజమైనది

**26. సున్నపురాయి ప్రాంతంలో ఏర్పడిన మైదానాన్ని ఏమంటారు?**
1) సున్నపురాయి మైదానం 2) ఒండలి మైదానం
3) కార్‌స్ట్ మైదానం 4) పెనిప్లేన్

**27. ఎడారి ప్రాంతాల్లోని హరివాణంలో ఏర్పడే ఉప్పునీటి సరస్సులను ఏమని పిలుస్తారు?**
1) లోయస్ 2) బార్కాన్స్
3) ప్లయాలు 4) ఆర్టీజియన్ బుగ్గలు

**28. స్ట్రాటో ఆవరణానికి సంబంధించి కింది వాటిలో తప్పుగా పేర్కొన్న వాక్యాన్ని గుర్తించండి?**
1) ఇది దాదాపు 80 కి.మీ. వరకు విస్తరించి ఉంటుంది
2) ఈ ప్రాంతం మేఘరహితంగా, పారదర్శకంగా, పలుచబడి ఉంటుంది
3) దుమ్ము, ధూళి రేణువులు ఉండవు
4) ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది

**29. కింది ఏ ఆవరణంలో ఉష్ణోగ్రత ఎత్తుతో పాటు పెరుగుతుంది?**
1) ట్రోపో ఆవరణం 2) థర్మో ఆవరణం
3) మెసో ఆవరణం 4) స్ట్రాటో ఆవరణం

**30. భౌతిక శిలాశైథిల్యం కింది వాటిలో అధికంగా ఏ ప్రాంతాల్లో జరుగుతుంది?**
1) భూమధ్యరేఖా ప్రాంతాలు 2) ఎడారి ప్రాంతాలు
3) మంచు ప్రాంతాలు
4) సమశీతోష్ణ మండల ప్రాంతాలు

**31. ప్రపంచ ఉత్తరాగ్రాన ఉన్న అతిపెద్ద పట్టణం ఏది?**
1) ముర్మాన్స్క్ 2) స్టాక్‌హోం
3) బర్‌కట్స్ 4) ఫెయిర్ బ్యాంక్

**32. కయాక్‌లు లేదా ఉమాయిక్‌లు అంటే ఏమిటి?**
1) టండ్రా ప్రాంతంలో నివసించే ఒక తెగవారు
2) టండ్రా ప్రాంతంలోని ప్రజలు ఉపయోగించే పడవలు
3) టండ్రా ప్రాంత ప్రజలు నివసించే గృహాలు
4) టండ్రా ప్రాంతం ప్రజలు ఉపయోగించే పనిముట్లు

**33. ప్రపంచ శీతల ధ్రువం అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?**
1) వెర్ఖోయాన్స్క్ 2) కెనడాలోని విన్నీపెగ్
3) గ్రీన్‌లాండ్ 4) అంటార్కిటికా

**34. ఆఫ్రికా ఖండంలో అతిపెద్దదైన విక్టోరియా సరస్సు ఏ దేశంలో ఉంది?**
1) కెన్యా 2) ఉగాండా
3) టాంజానియా 4) పైవన్నీ

**35. రాత్రివేళలో పర్వత శిఖరాల నుంచి లోయల్లోకి ప్రసరించే చల్లటి గాలి వల్ల ఏర్పడే పవనాలు ఏవి?**
1) లోయస్ పవనాలు 2) కెటబాటిక్ పవనాలు
3) భూమి మీద గాలులు 4) ఫాక్ పవనాలు

**36. కింది పవనాలను సరిగా జతపర్చండి.**
1. శాంటా అనా — ఎ. అర్జెంటీనా
2. చినూక్ — బి. ఆల్ప్స్
3. ఫాన్ — సి. రాకీస్
4. జోండా — డి. కాలిఫోర్నియా
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**37. పశ్చిమ పవనాలకు సంబంధించి కింది ప్రవచనాలను పరిశీలించండి.**
ఎ. మధ్యధరా సముద్ర ఉత్తర తీర ప్రాంతానికి వర్షపాతాన్ని ఇచ్చే ముఖ్యమైన పవనాలు
బి. ఖండాల పశ్చిమ ప్రాంతాల్లోనే వర్షాన్నిచ్చి తూర్పు ప్రాంతాల్లో ఇవ్వలేవు
సి. దక్షిణార్ధగోళంలో అత్యంత స్థిరంగా, వేగంగా వీస్తూ ఉంటాయి
పై వాటిలో నిజమైనవాటిని గుర్తించండి?
1) ఎ, సి 2) బి, సి 3) ఎ, బి 4) ఎ, బి, సి

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2, | 2-2, | 3-2, | 4-4, | 5-3, |
| 6-3, | 7-4, | 8-4, | 9-1, | 10-1, |
| 11-1, | 12-4, | 13-1, | 14-3, | 15-2, |
| 16-4, | 17-3, | 18-3, | 19-4, | 20-2, |
| 21-4, | 22-3, | 23-2, | 24-1, | 25-2, |
| 26-3, | 27-3, | 28-1, | 29-2, | 30-2, |
| 31-1, | 32-2, | 33-1, | 34-4 | 35-2, |
| 36-1, | 37-4. | | | |

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఏకేఎస్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్
అశోక్‌నగర్, హైదరాబాద్
9966330068

